



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గుంటూరు పల్నాడు
శనివారం 9 ఆగస్టు 2025 పేజీలు 8

గుంటూరు పశ్చిమ తెదేపాలో..

# ఆదిపత్య పోరు..!

**మేయర్, ఎమ్మెల్యే గ్రూపుల మధ్య పొరపొచ్చాలు**

**గుంటూరు పశ్చిమలో తలనొప్పి**

**బిసి ఎమ్మెల్యే ఉంటే జీర్ణించుకోలేకపోతున్నారా?**





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అమరావతి రాజధాని అత్యంత ప్రతిష్టాత్మకమైన జిల్లా గుంటూరు. రాజకీయ చైతన్యానికి కూడా గుంటూరు పెట్టిన పేరు. ఈ నగరంలో గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలు ఈ రెండు నియోజకవర్గాల్లో కొంత రూరల్ ప్రాంతం కూడా ఉంది1 982 లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిన తరువాత గుంటూరు తూర్పు తూర్పు నియోజకవర్గం టికెట్ ను రాజకీయ పార్టీలు ముస్లిం సామాజిక వర్గానికి కేటాయిస్తూ పశ్చిమ నియోజకవర్గం బీసీలు, ఓసి లకు కేటాయిస్తూ ఈ సెగ్మెంట్లో బీసీల ఓట్లు కూడా గణనీయంగా దీన్ని దృష్టిలో ఉంచుకొని 2024 అసెంబ్లీ ఎన్నికల్లో గుంటూరు పశ్చిమ సీటును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బిసి మహిళకు కేటాయించారు. ఈ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన బలమైన నేతలు నివాసం ఉంటున్నారు. అయితే అనూహ్యంగా బీసీ సామాజిక వర్గానికి చెందిన మాధకివ్ కి టికెట్ దక్కటాన్ని అప్పట్లోనే కొంతమంది తెదేపా సామాజిక వర్గానికి చెందిన నేతలు వ్యతిరేకించారనే విమర్శ కూడా ఉంది. ప్రస్తుతం గుంటూరు పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మాధవి, గుంటూరు నగర మేయర్ గా ఎన్నికైన కోవెలమూడి రవీంద్ర రవీంద్ర గత ఎన్నికల అప్పుడు కలసి పనిచేశారు. అయితే ఇప్పుడు ఈ ఇరువురు నేతల మధ్య రాజకీయ ఆధిపత్య పోరు సాగుతున్నట్లు చెబుతున్నారు. రాష్ట్రంలో తెదేపాకు కంచుకోటలైన నియోజకవర్గాలు అనేకం ఉన్నాయి. ఆ సీట్లలో ప్రత్యర్థులు ఎపుడూ పెద్దగా గెలిచిన దాఖలాలు లేవు. అదేవిధంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఒకసారి గెలిచిన నేతలు మరోసారి తిరిగి రెండోసారి గెలిచిన దాఖలాలు లేవు. పార్టీ ఒకటే అయినా రెండోసారి వేరే అభ్యర్థులు గెలవటం ఆనవాయితీగా వస్తోంది. గుంటూరు జిల్లాలోని పశ్చిమ నియోజకవర్గం. తెదేపాకు బలమైన నియోజక వర్గంగా ఉంది. ఇలాంటి ఈ నియోజకవర్గంలోతెదేపాలో రెండు వర్గాలుగా ఉన్నాయని చెబుతున్నాను. నిజానికి కంచుకోట టీడీపీకి అయిన ఈ నియోజకవర్గంలో ఇలా ఒకే పార్టీలో రెండు వర్గాలు ఉండడం అంటే పార్టీకి ఇబ్బందికర పరిస్థితి అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రెండు వర్గాలు కూడా గట్టిగానే ఉన్నాయి.

మిగతా 3లో...



## ఏడాదిలోనే నవశకానికి నాంది

**ఎనిమిదో వార్డుల్లో పర్యటించిన గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** "ఏడాది కాలంలోనే గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అభివృద్ధి కి కొత్త పునాదులు వేశాం. అర్థ శతాబ్దానికిపైగా చిన్న వర్షానికి ఈ ప్రాంతం ముంపునకు గురవుతోంది. మొండికేట్ వద్ద అదనపు వెంటనే నిర్మాణంతో ముంపునకు శాశ్వత పరిష్కారం చూపబోతున్నాం" అని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అన్నారు. సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని ఎనిమిదో డివిజన్ పాత గుంటూరు క్రిస్టియన్ పేటలో ఎమ్మెల్యే నసిర్ పర్యటించారు. స్థానిక ప్రజలతో మాట్లాడి ఆయా ప్రాంతాలలో ప్రభుత్వపరంగా అందుతున్న సేవలపై ఆరా తీశారు. రేషన్ కార్డులు, మంచినీటి సరఫరా, పెన్షన్లు, రోడ్లు, శానిటేషన్ వంటి సేవలపై లబ్ధిదారులతో మాట్లాడారు. ఎవరికి ఎలాంటి సర్వీసు అందకపోయినా తనను నేరుగా సంప్రదించవచ్చని ప్రజలకు సూచించారు. అనంతరం శానిటేషన్ కు సంబంధించి మురుగునీటి వ్యవస్థ ఇంకా మెరుగుపడాలని అధికారులకు సూచించారు. ఏడాది పాలనలో గుంటూరు తూర్పు నియోజకవర్గంలో అనూహ్యమైన మార్పులకు నాంది పలికామని,

● 3లో..

## దృఢ సంకల్పం, కష్టపడే తత్వం ఉంటే సర్వీస్ సాధ్యమే

**యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా ర్యాంకర్ శనగవరపు సాయి భార్గవ**

3




గోవా గవర్నర్‌ను కలిసిన

# బీసీ సంఘం నేతల బృందం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** ఆగస్టు-7, గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభల్ని విజయవంతంగా ముగించుకొని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర రావు నేతృత్వంలోని బీసీ బృందం శుక్రవారం, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును రాజభవన్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్ అశోక్,తన ప్రియమైన తెలుగు మిత్రులకు ఆత్మీయ తేనీటి విందు నిచ్చి,ఎంతో ఆప్యాయతానురాగాలతో గౌరవించారు. కేసన బీసీ బృందం గవర్నర్ ను పూలమాలలతో శాలువాలు కప్పి, బొకేలన్నిచ్చి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ,తెలుగు ప్రజలందరూ పివిజి గా పిలుచుకునే, విజయనగర రాజవంశీకులైన పూసపాటి విజయరామ గజపతిరాజు రెండవ కుమారుడే అశోక్ గజపతిరాజన్నారు. వీరు మితభాషిగా- మృదువైన వ్యక్తిత్వం కలిగి, నిరంతరం ప్రజల బాగు కోసం పనిచేసిన గొప్ప ఆదర్శవాదిగా ప్రజలందరి మన్ననలు పొందారన్నారు. రాజకీయాలకు- పదవులకు అతీతంగా,తను విద్యార్థి దశ నుండే ప్రజా సమస్యలపై అనేక ఆందోళనలు చేపట్టి, ప్రజాభిమానం చూరగొన్న గొప్ప నాయకుడన్నారు. నాలుగు దశాబ్దాల వారి సుదీర్ఘ రాజకీయ చరిత్రలో ఎక్కడ చిన్న మచ్చలేని, విలువలతో కూడిన రాజనీతిజ్ఞునిగా గొప్ప ఖ్యాతి గడించారన్నారు. వీరు ఏడుసార్లు ఎమ్మెల్యేగా-ఒకసారి ఎంపీగా పనిచేసి పదవులకే

మిగతా 3లో...

# వైభవంగా శ్రీ వరలక్ష్మీ పూజలు

## – కళకళలాడిన గృహాలు





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** సిరులు కురిపించే శ్రీలక్ష్మి... పసిపాపల చిరునవ్వుల్లో సంతానలక్ష్మి... ఇల్లాలి ఆలనలో గృహలక్ష్మిగా అవతరించిన మాసం... శ్రావణ లక్ష్మి ఆగమించిన మాసం లో రెండవ శుక్రవారం రోజున మహిళలు వరాలిచ్చే దేవత శ్రీ వరలక్ష్మీ దేవిని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఈ పర్వదినాన అమ్మవారిని పూజిస్తే అష్టలక్ష్మి పూజలకు సమానం అనే నమ్మకంతో కుటుంబ సభ్యులు కూడా పూజలో పాలుపంచుకుంటారు. మంగళగిరి నగరంలో మహిళలు తెల్లవారుజాము నుంచే స్నానాలు ఆచరించి, ఇంటి ముంగిళ్ళలో మామిడి తోర ణాలు కట్టి, గుమ్మాలను పసుపు, కుంకుమలతో అలంకరించి, ఇంటి ఎదుట అందమైన రంగవల్లు వేసి శ్రీ మహాలక్ష్మిని ఆహ్వానిస్తూ గృహాలను లక్ష్మీ నిలయాలుగా అలంకరిం చారు. మహిళలు భక్తిశ్రద్ధలతో శ్రీ వరలక్ష్మీదేవి వ్రతాలు, పూజలు నిర్వహించారు. ప్రతి ఇల్లాలు సౌభాగ్య లక్ష్మిగా సుహాసినిలకు వాయన దానాలు, తాంబూలాలు అందజేసి ఆశీ ర్వచనాలు పొందారు. దీంతో ఆయా గృహాలు వరలక్ష్మి వ్రతాలు, పూజలు, ముత్తయి దువులతో కళకళలాడుతూ భక్తి శ్రద్ధలు, ఆనందోత్సవాలతో పండుగను వైభవంగా జరుపుకున్నారు.

# జీఎంసీ పరిధిలోని స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నిక వాయిదా

## – ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు




**గుంటూరు మేజర్ న్యూస్ :**

ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గ ఎన్నికలను పరిపాలనా కారణాల దృష్ట్యా నిలుపుదల చేయడం జరిగిందని ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో జాయింట్ సెక్రటరీ ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గ ఎన్నికల నిర్వహణ అధికారి డి. శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం మరియు స్విమ్మింగ్ పూల్ సొసైటీ ఎక్స్ అఫీషియో చైర్మన్, నగర మేయర్ ఆదేశాల మేరకు, ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం స్విమ్మింగ్ పూల్ సొసైటీకి ఎన్నికల షెడ్యులు ప్రకారం ఆగష్టు 18న జరగాల్సిన ఎన్నికలను పరిపాలనా కారణాల దృష్ట్యా నిలుపుదల చేయడం జరిగిందని, ఎన్నికలు మరల ఎప్పుడు నిర్వహించేది, తదుపరి ప్రకటన ద్వారా తెలియచేయడం జరుగుతుందని తెలియచేశారు.

# నరసరావుపేటలో సుపరిపాలనకు తొలి అడుగు



**నరసరావుపేట మేజర్ న్యూస్:** నరసరావు పేట పట్టణంలో సుపరిపాలనకు శ్రీకారం చుట్టే లక్ష్యంతో బాలయ్య నగర్, వెంగమాంబ నగర్, హరికృష్ణ నగర్‌లలో ఒక ప్రత్యేక కార్యక్రమం గురువారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో నరసరావు పేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, పట్టణ అభివృద్ధిని వేగవంతం చేయడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం. ఈ సందర్భంగా డాక్టర్ అరవింద బాబు మాట్లాడుతూ ప్రజలకు సమర్థవంతమైన, పారదర్శకమైన పాలన అందించడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. సుపరిపాలన అనేది కేవలం ఒక లక్ష్యం మాత్రమే కాదు అది మన బాధ్యత. ఈ ప్రాంతాల్లో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం ద్వారా అభివృద్ధికి బాటలు వేస్తాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించిన చర్చలు జరిగాయి. స్థానికులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు, వీటిపై తక్షణ చర్యలు తీసుకోవాలని డాక్టర్ అరవింద బాబు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో సుపరిపాలనపై నమ్మకాన్ని పెంపొందించడంతో పాటు, పట్టణ అభివృద్ధికి ఒక దిశానిర్దేశం చేసింది.

# విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రాణించాలి

## – ఈస్ట్ డిఎస్పి ఆజీజ్



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్:** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి రాణించాలి గాని సెల్ ఫోన్లు చూసుకుంటూ కాలాన్ని వృధా చేయవద్దని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్లా ఆజీజ్ హితవు పలికారు. స్థానిక పవర్ పేట లోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్లో జరిగిన పిల్లల–సెల్ పోన్ ప్రభావం –మత్తు పదార్థాలకు దూరం పై నిర్వహించిన అవగాహన సదస్సులో గుంటూరు ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్, లాలాపేట పోలీస్ స్టేషన్ ఎస్ ఐ పెక్ హసీమ్ లాలాపేట పోలీస్ స్టేషన్ మహిళా ఎస్ ఐ ప్రవీణ్ పాల్గొన్నారు.. గడిఎస్పి ఆజీజ్ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాల చదివే నేడు ఈ స్థాయికి మేము చేరుకున్నామని తన విద్యార్థి దశను గుర్తు చేసున్నారు. పిల్లలు రాత్రి పూట సెల్ ఫోన్తో చాలా ఏక్కువ సేపు గడుపుతున్నారని, ఇది మంచి పద్ధతి కాదని ఎక్కువ సమయం చదువు కు కేటాయించాలి అని సూచించారు.. చెడు అలవాట్లు వ్యసనాలకు దూరంగా ఉండాలి అని విద్యార్థులు..మత్తు పదార్థాల వలన కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఆరోగ్యం విషయంలో అప్రమత్తంగా ఉండాలని కూడాలని సూచించారు..జీవితంలో మంచి అలవాట్లుతో పాటు బాగా చదువుకోవాలని మంచి ఉన్నత స్థితికి చేరుకోవాలని ఆకాంక్షించారు. లాలాపేట ఎస్ ఐ కూడ మంచి మార్కులు సాధించి ఉత్తమ ప్రతిభ కనబర్చిన తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టాలి అని చెప్పారు. మంచి ఆరోగ్యం కలిగిన ఉత్తమ పౌరులుగా గుర్తింపు పొందాలని ఆకాంక్షించారు. మహిళా ఎస్ ఐ ప్రవీణా మాట్లాడుతూ మీ జీవితంలో చెడు అనుభవాలు వలన కలిగే నష్టాలు గురించి సోదాహరణంగా వివరించారు. మీ జీవితంలో అన్ని కష్టాలు వచ్చినా మీరు మీ ధైర్యాన్ని కోల్పోకుండా నిలబడి ఉంటే మీ జీవితం విజయవంతంగా ముందుకు వెళ్తుందని ఉదాహరణలతో విశదీకరించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ రామకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల్లో పరిసరాలలో మత్తు పదార్థాలు, కల్తీ పదార్థాలు ఎక్కువగా అమ్ముతున్నారని తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తన గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయూబ్ గారు , టీచర్ల బృందం గురుబ్రహ్మ , కిరణ్ ఫాతిమా, జ్ఞాన ఐస్వర్య్య, విజయ కూమారి, దీప హైస్కూలు విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఏకపక్షంగా లక్షల ఓట్లు రద్దు చేయడం దారుణం



**మంగళగిరి, మేజర్ న్యూస్ :** ఓట్ల సవరణల పేరుతో ఏకపక్షంగా 67 లక్షల ఓట్లను బీహార్లో రద్దు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమని సిపిఎం జిల్లా నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, సీనియర్ నాయకులు జెవి రాఘవులు అన్నారు. శుక్రవారం మంగళగిరి అంబేద్కర్ సెంటర్లో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పట్టణ కార్యదర్శి వి వి జవహర్లాల్ అధ్యక్షత వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణల పేరుతో లక్షలాది ఓట్లు తీసివేయడం అన్యాయమని వారన్నారు. ప్రజాస్వామ్యంలో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి రాజ్యాంగం ఓటు హక్కు కల్పించిందని అన్నారు. ఓటరుగా నమోదు అవ్వడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డుల వంటివి ప్రామాణికంగా తీసుకుంటారని అన్నారు. అందుకు భిన్నంగా ఎన్నికల కమిషన్ ఇక్కడ ప్రత్యేక సమగ్ర సవరణల పేరుతో ఇక్కడే జన్మించాను అని రుజువు చేసే పత్రాలను సమర్పించ మనడంతో నిరుపేదలు కూలీలు, వలస కార్మికులు తమ ఓటు హక్కును కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. ఈ దేశంలో పుట్టినట్లు నిరూపించుకునే బంధనాలు రాజ్యాంగ విరుద్ధమని అన్నారు. దేశవ్యాప్తంగా ఎన్నికల కమిషన్ ఇలాంటి నిబంధనలే తీసుకువచ్చే ప్రమాదం ఉందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి అడ్డగోలుగా నిబంధనలను తీసుకు వస్తున్నారని విమర్శించారు. సిపిఎం పార్టీ అలాంటి వాటిని తీవ్రంగా వ్యతిరేకిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాలాజీ, పట్టణ నాయకులు ఎం చంద్రారావు, ఎం నాగేశ్వరావు, టి శ్రీనివాసరావు, కెవిపిఎస్ నాయకులు బి స్వామినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సిమ్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :** సిమ్స్ విద్యాసంస్థల అధినేత భీమనాదం భరత రెడ్డి ఈనెల 10వ తేదీన పుట్టినరోజు సందర్భాన్ని పురస్కరించుకొని కళాశాలలోని నర్సింగ్ ,లైఫ్ సైన్స్, ఫిజియోథెరపీ, పారామెడికల్, ఎడ్యుకేషన్ కళాశాలలకు చెందిన దాదాపు 250 మందికి పైగా విద్యార్థులు రక్తదాన శిబిరంలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి తొలుత భరత్ రెడ్డి రక్తదాన శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా భరత్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా రక్తదానం ఎంతో గొప్పదని, విద్యార్థులు సేవాభావంతో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా రక్తదానం చేయడం అభినందనీయమన్నారు. రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులైన ఎంతోమంది బాధితులకు, ఆపద సమయంలో శస్త్ర చికిత్స కొరకు రక్తం అందుబాటులో లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకున్న రోగులకు ఈ తరహా రక్తదానం ద్వారా ఇచ్చే రక్తం వారికి ప్రాణదానంతో సమానం అన్నారు. ఇలాంటి రక్త దానాలు ద్వారా సేకరించిన రక్తాన్ని గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులకు ప్రమాద క్షతగాత్రులకు అందించడం వల్ల వారికి ప్రాణదానం చేసినట్లు అవుతుందన్నారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన విద్యార్థులను వ్యక్తిగతంగా ఆయన అభినందనల వర్షం కురిపించారు. గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ వైద్యులు, వైద్య సిబ్బంది విద్యార్థులు రక్తదానం చేయడానికి వైద్య పరంగా వారు సహాయ సహకారాలు అందించారు. సిమ్స్ విద్యాసంస్థల నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఫౌలాన, లైఫ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సంధ్య, ఫిజియోథెరపీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ క్రిస్ట్ కిరణ్, పారా మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ తంగ బాలన్, ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీత, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.వి.ఆర్ లో త్సాహంగా ఫేర్వెల్ డే

**గుంటూరు మేజర్ న్యూస్ :** విద్య పూర్తి చేసుకున్న విద్యార్థుల నూతన ప్రయాణం, వారి ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు జాగర్లమూడి మురళీమోహన్, డా.జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ & జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ చివరి సంవత్సరం చదువు పూర్తి చేసుకొని వెళుతున్న విద్యార్థులకు కళాశాలలోని జూనియర్ విద్యార్థులు వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని వివిధ విభాగాల విద్యార్థులు వేర్వేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఉపాధ్యాయులను సన్మానించుకొని, వారి విద్యా సమయంలో జరిగిన వివిధ విశేష అనుభూతులను గుర్తుచేసుకొంటూ, ఉత్సాహంగా గీతాలాపన, నృత్యం తదితర సాంస్కృతిక కార్యక్రమాలతో ఆనందంగా గడిపారు. విద్యార్థులు పూర్తి చేసుకున్న ఇంజనీరింగ్ కోర్స్ ఒక మైలురాయిని దాటుకొని, కొత్త ప్రపంచంలో అడుగిడుతూ చేస్తున్న నూతన ప్రయాణం ఉన్నత శిఖరాలకు చేరాలని కళాశాల సెక్రటరీ & కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మాట్లాడుతూ, విధ్యార్థులు తమ విలువైన కళాశాల విద్యాసమయం జీవితంలో మధుర జ్ఞాపకాలను నింపేవిధంగా వుండి, భవిష్యత్ తరాలకు మార్గ దర్శకులుగా నిలవాలని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అకడమిక్ అండ్ ఆర్ & డి డైరెక్టర్ డా:కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ & అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు కలరు.




# గుంటూరు పశ్చిమ తెదేపాలో “ఆదిపత్య పోరు..!

(మొదటిపేజీ తరువాయి)

ఎమ్మెల్యే వర్సెస్ మేయర్‌గా ఇక్కడ రాజకీయాలు నడుస్తున్నట్లు తెదేపా వర్గీయులు చెబుతున్నారు. టికెట్ దక్కించుకున్న మాధవి అప్పటి వైసిపి మంత్రి విడుదల రజినిపై దాదాపు 52 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. .. తెదేపా, జనసేన, బిజెపి కూటమి సమైక్యంగా ఎన్నికల్లో పోరాడటంతో ఈ విజయం దక్కిందని తెదేపా వర్గాలు భావించాయి. మాధవి నియోజకవర్గంలో విస్తృతంగా తిరుగుతున్నారు . అయితే ఆమె అనుచరుల వ్యవహార శైలిని పలువురు తెదేపా నేతలే తప్పుపడుతున్నారు. ఆమె వెంట ఉండి పార్టీకి కొంతమంది చేటు తెస్తున్నారని వాదన కూడా బలంగా వినిపిస్తోంది. అలాగే తన మాట చెల్లాలని చూస్తున్నారు . తన వారికి తన అనుచరులకే ప్రాధాన్యత ఇస్తున్నారనే వాదనను పలువురు నేతలు వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఇక్కడ మొదటి నుంచి ఉంటూ 2024 ఎన్నికల్లో టికెట్ ని ఆశించిన నాయకుడు కోవెలమూడి రవీంద్ర. ఇపుడు ఆయనది మరో వర్గంగా ఉంది. ఇక చూస్తే 2019 ఎన్నికల్లో ఇక్కడ నుంచి టీడీపీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన మద్దాల గిరి వైసీపీలోకి జంప్ చేయడంతో ఆయన ప్లేస్ లో టీడీపీ నియోజకవర్గం ఇంచార్జిగా కోవెలమూడి రవీంద్రని అప్పట్లో చంద్రబాబు నాయుడు నియమించారు. వైసీపీ హయాంలో పార్టీ పక్క దారి పట్టకుండా అంతా ఆయన కాసుకుంటూ వచ్చారు. తనకు ఎమ్మెల్యే టికెట్ వస్తుందని కూడా బలంగా నమ్మారు. కానీ మాధవి రూపంలో టికెట్ రాకుండా పోయింది. అదీ ఆయన వర్గం బాధ. అయినా పార్టీ మాటకు కట్టుబడి ఆమె గెలుపునకు కృషి చేశారు కానీ ఎన్నికల తరువాత సీన్ మారింది. ఆయనను ఎమ్మెల్యే వర్గం పట్టించుకోవ డం లేదు అని అంటున్నారు. ఇదిలా ఉంటే అధినాయకత్వం ఆయన సేవలను గుర్తించి ఆయనకు గుంటూరు మేయర్ పదవిని అప్పగించింది నాలుగేళ్ళ పాటు మేయర్ గా చేసిన వైసీపీ నేతను దించేసి కూటమి ఇక్కడ గెలిచింది. దాంతో ఆయనకు ఈ స్థానం కట్టబెట్టారు దాంతో ఇపుడు మేయర్ గా అధికారిక హెూదా దక్కడంతో కోవెలమూడి రవీంద్ర వర్గం మరింత జోరు చేస్తోంది అని అంటున్నారు. దాంతో కంచుకోటలో రెండు వర్గాలు కత్తులు దూసుకుంటున్నాయని అంటున్నారు. దీంతో పార్టీ పెద్దలు అయితే ఏమిటిది అని కంగారు పడుతున్నారని జివి అంటున్నారు. ఇక పార్టీ కోసం కష్టపడే తమ్ముళ్ళు అయితే ఈ రెండు శిబిరాలతో తెగ ఇబ్బందులు పడుతున్నారు అని అంటున్నా రు. హైకమాండ్ జోక్యం చేసుకుని అంతా చక్కదిద్దలని కోరుతున్నారు తొలి దశలో గురుకుల పోరు ఇక్కడ తెదేపాకు తల నొప్పిగా ఈ గ్రూపులను ఇప్పుడే అదుపు చేయలేకపోతే భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవని తెలుగుదేశం నేతలతో పాటు, పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

# గోవా గవర్నర్‌ను కలిసిన బీసీ సంఘం నేతల బృందం



(మొదటిపేజీ తరువాయి)

వన్నెతెచ్చారన్నారు. రాష్ట్రంలో వాణిజ్యపన్నులు-ఆర్థిక- రెవెన్యూ- ఎక్సైజ్-శాసనసభ వ్యవహారాలు వంటి కీలకమైన శాఖల మంత్రిగా వ్యవహరించారన్నారు. 2014 నుండి 2018 వరకు కేంద్ర విమానయాన శాఖామంత్రిగా కూడా పనిచేసి, ఈరోజు గోవా గవర్నర్ గా కేంద్రంచే నియమించబడి,అరుదైన గౌరవానికి అన్ని విధాల అర్హుడు అశోక గజపతి రాజంటూ అందరిచే కొనియాడ బడ్డారన్నారు. ఆధునిక రాజకీయాలలో వారు విలువలు-ఆదర్శ నాయకత్వానికి ప్రతీకగా నిలుస్తారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయ చరిత్రలో నిజాయితీకి-నిబద్ధతకు-ప్రజాసేవకు- మానవతా విలువలకు దక్కిన గౌరవంగా,కేంద్ర ప్రభుత్వం వారికిచ్చిన గవర్నర్ గిరిగా కేసన అభివర్ణించారు. ఆయన ఆదర్శ వ్యక్తిత్వమే ఆయనకు గవర్నర్ పదవి వరించేలా చేసిందన్నారు. ఆనాటి ఎన్టీఆర్ తో ఎంత ప్రత్యేక అనుబంధం ఉందో,ఈనాటి చంద్రబాబు నాయుడుతో కూడా అంతే సన్నిహిత్యం వారికుందన్నారు. వారికి వేలాది ఎకరాల భూములు-వేలకోట్ల ఆస్తులు ఉన్నప్పటికీ, ఏమాత్రం ఆదిపత్య ధోరణులు ప్రదర్శించక సాధారణ జీవితమే గడిపారన్నారు. రాజకీయాలలో విలువలు-విశ్వసనీయత-పారదర్శకతలు ఎంత ముఖ్యమో తన జీవితంతో చూపించారన్నారు. అందుకే అన్ని వర్గాల ప్రజలందరికీ అజాతశత్రువుగా-నిజమైన ప్రజా సేవకులుగా ఎదగాలని ఆకాంక్షించే నేటి రాజకీయ నాయకులు-ముఖ్యంగా యువనాయకత్వం ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని శంకరరావు హితవు పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాదుగున్నల శ్రీనివాస్, యువజన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లూరి హనుమంతరావు,పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షులు వక్తనపల్లి కాశీ విశ్వేశ్వరరావు, విక్రమ్ గౌడ్,పూర్ణచంద్రరావు, వేముల కృష్ణ తదితర బీసీ నాయకులు పాల్గొని,గవర్నర్ అశోక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య అవగాహన ఒప్పందం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ - హైదరాబాద్‌లోని ఐఐటీ హైదరాబాద్ ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శుక్రవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఐటీ - హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జీ. నరహరి శాస్త్రి తో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లను సులభతరం చేయవచ్చునన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణా కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు మరియు ఇండస్ట్రీ%-%అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ఫ్యాకల్టీ ఎక్చేంజ్, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులకు కొన్ని కోర్సులను ఐఐటీ - హైదరాబాద్ ఫ్యాకల్టీ బోధిస్తారని వెల్లడించారు. విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకులను ఫ్యాకల్టీ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు లేదా పరస్పర అంగీకారంతో ఏదైనా ఇతర శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తామన్నారు. పరస్పర ఆసక్తికరమైన అత్యాధునిక రంగాల్లో విద్యా మరియు పరిశోధన సహకారం ద్వారా కొత్త ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతిని ప్రోత్సహిస్తామన్నారు. నాణ్యమైన పరిశోధనా పత్రాలను ప్రచురించడం, జాతీయ మరియు అంతర్జాతీయ పేటెంట్లను పొందేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడం, వాటికి వినూత్న పరిష్కారాలను అభివృద్ధి చేయడంలో ఉమ్మడిగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఐఐటీ - హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జీ. నరహరి శాస్త్రి మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీతో అవగాహన ఒప్పందం కుదుర్చుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదనివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఐఐటీ - హైదరాబాద్ బయో టెక్నాలజీ అధ్యాపక బృందం, విజ్ఞాన్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, వర్సిటీలోని ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### దృఢ సంకల్పం, కష్టపడే తత్వం ఉంటే

# సర్వీస్ సాధ్యమే

### యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా ర్యాంకర్ శనగవరపు సాయి భార్గవ



**చేబ్రోలు, మేజర్ న్యూస్ :** సివిల్స్‌లో సత్తాచాటాలనుకునే విద్యార్థులకు దృఢ సంకల్పం, కష్టపడే తత్వం. సరైన గైడెన్స్ ఉంటే సర్వీస్ సులభంగా సాధించవచ్చునని యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా ర్యాంకర్ శనగవరపు సాయి భార్గవ అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషల్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగంలోని సివిల్స్ సర్వీసెస్ అకడమీ, హైదరాబాద్‌లోని లా-ఎక్సలెన్స్ ఐఏఎస్ అకాడమీల సంయుక్త ఆ ధ్వర్యంలో విద్యార్థులకు కాంపిటీటివ్ ఎగ్జామినేషన్స్ అనే అంశంపై ఓరియెం టేషన్ సెషన్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సివిల్ సర్వీసెస్ ఆల్ ఇండియా ర్యాంకర్, ఐఆర్ఎంఎస్ ( ఇండియన్ రైల్వే మేనేజ్‌మెంట్ సర్వీసెస్) శనగవరపు సాయి భార్గవ మాట్లాడుతూ తాను నాలుగో అటెంప్ట్‌లో సర్వీస్ సాధించానని విద్యార్థులకు తెలిపారు. ఏడాది పాటు చదివి పరీక్షలో విజయం సాధించకపోతే.... నిరాశ చెందకూడదని, ఓర్పు, సహనంతో మళ్లీ మళ్లీ ప్రయత్నించి సర్వీస్ సాధించాలని పిలుపునిచ్చారు. పాత ప్రశ్నాపత్రాలను బాగా ప్రాక్టీస్ చేయడం వలన ప్రశ్నల సరళి ఏ విధంగా అడుగుతున్నారో అర్థమవుతుందన్నారు. అన్నిటికంటే ముఖ్యంగా ఎలా ప్రిపేర్ అవ్వాలో తెలియాలంటే మాత్రం నిపుణుల గైడెన్స్ తీసుకోవాలన్నారు. సివిల్స్ పరీక్షలో మెరవాలంటే శ్రమ, శ్రద్ధ, అంకితభావం, సొంత ప్రతిభతోనే రాణించగలరని పేర్కొన్నారు. సివిల్స్ ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ఎన్ని పుస్తకాలు చదివాం.. ఎన్ని గంటలు చదివామన్నది కొలమానం కాకుండా సబ్జెక్ట్‌ల విశ్లేషణకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ప్రతి చిన్న అంశాన్ని క్షుణ్ణంగా చదివి పూర్తి అవగాహన పొందాలన్నారు. సొంతంగా ప్రిపేర్ అయ్యే విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన ఉన్న సీనియర్లు, ఇప్పటికే సర్వీస్‌లో ఉన్నవారి సలహాలు తీసుకోవటం మంచిదన్నారు. సివిల్స్ సాధించాలనే విద్యార్థులు ముందుగా సిలబస్‌ను పూర్తిగా అర్థం చేసుకోవాలన్నారు. కరెంట్ అఫైర్స్, ప్రసుత పరిణామాలను ఎప్పటికప్పుడు వాటిపై పట్టు సాధిస్తూ ఉండాలన్నారు. కార్యక్రమంలో యూనివర్సిటీ అడ్వైజర్, ఏపీ మాజీ డీజీపీ మాలకొండయ్య, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏడాదిలోనే నవశకానికి నాంది

(మొదటిపేజీ తరువాయి)



దీనికి గర్వంగా ఉందని అన్నారు. గతంలో గుం టూరు తూర్పు నియోజకవర్గమంటే వెనకబ డిన ప్రాంతంగా చూసే వారని, ఐదేళ్లపాటు ప్రజలు తీవ్రంగా విసిగి పోయారని తెలిపారు. తాము అధికారం చేప ట్టిన వెంటనే ప్రణాళికా బద్ధంగా రోడ్లు, సీసీ డ్రైన్లు, రైల్వే ప్రాజెక్టులు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ముందడుగు వేశామని తెలిపారు. ఏడాది కాలంలో సీఎం చంద్ర బాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోనే నవశకానికి నాంది పలికిందని చెప్పారు. పారిశ్రామికంగా, అభివృద్ధి పరంగా, సంక్షేమ పరంగా ఆదర్శవంతమైన నిర్ణయాలు తీసుకుందని తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటీ మేయర్ సజీలా, జాగర్లమూడి శ్రీనివాసరావు, కార్పొరేటర్ యల్లావుల అశోక్,డివిజన్ అధ్యక్షులు జ్యోతుల జస్వంత్, శ్రీను నాయక్, అంకమ్మరావు, బాలచందర్, బోరుగడ్డ మహేష్, భాస్కర్, పృధ్విరాజ్, బండ్లమూడి మధు, సుమంత్, అనిల్ కుమార్, ఓంకార్, ఎలీషా, శాస్త్రి, సతీష్, రజనీకాంత్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో ఆగస్టు 15 నుంచి 'ఉచిత బస్సు స్కీమ్' అమలు - ఈ 5 బస్సులు ఎక్కొచ్చు



**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంపై ఏపీ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. ఈ నెల 15న తేదీ నుంచి అమలు చేయాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదికను ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు.

**ప్రయాణికుల వద్ద ఉండాల్సిన పత్రాలు ఇవే :**

పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, సిటీ ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్, మెట్రో ఎక్స్‌ప్రెస్ ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని మంత్రి వివరించారు. అయితే ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐ.డి. ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74 శాతం బస్సులు అంటే 6,700 బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ స్కీము అమలు ఫలితంగా ఏడాదికి.. దాదాపు రూ. 1,950 కోట్ల వ్యయం అవుతుందన్నారు. ఈ ఏడాది అదనంగా 3 వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. వచ్చే రెండేళ్లలో మరో 1,400 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్టుగా డ్రైవర్లు, మెకానిక్ ల నియామకాలను కూడా చేపడతామని చెప్పారు.

# కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

మంగళగిరి - తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, వివి జవహర్లాల్ అన్నారు. కార్పొరేషన్ పరిధిలో పనిచేస్తున్న ఎం బుక్ కార్మికులకు రూ. 15 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మంగళగిరి కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ కార్యాలయం ఎదుట జరుగుతున్న నిరసన కార్యక్రమం శుక్రవారం నాటికి ఆరో రోజుకు చేరింది. ఈ సందర్భంగా గేటు ఎదుట నిరసన తెలియజేసి, ఎం బుక్ కార్మికులకు రూ. 15వేలు చెల్లించాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమ దోపిడీని దోచుకోవడం సబబు కాదని హెచ్చరించారు. వెంటనే వారికి అనుకున్న వేతనం రూ. 15వేలు చెల్లించాలని అన్నారు. స్పందించకపోతే కార్పొరేషన్ పరిధిలోని కార్మికులందర్నీ సమీకరించి సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు జె వి రాఘవులు, సిఐటియు పట్టణ కార్యదర్శి ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి బాలకృష్ణ, వివిధ సంఘాల నాయకులు ఎం చంద్ర, టి శ్రీనివాసరావు, బి స్వామినాథ్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నలకు ఇచ్చిన హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం

## – రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య



**మంగళగిరి, మేజర్ న్యూస్ :**

ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. "రాష్ట్రంలో ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుంచే రాష్ట్ర చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానంతరంగా అత్యధిక ప్రజలు ఆధారపడిన రంగంగా చేనేత నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. దీంతో 2019–24 కాలంలో రాష్ట్ర చేనేత రంగంలో చీకటి కాలంగా మిగిలిపోయింది. 2024 ఎన్నికల తరువాత అధికారంలోకి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు గారు చేనేత కష్టాలు పరిష్కరించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. యువనేత, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది.

**చేనేత అభివృద్ధికి ముఖ్యంగా తీసుకున్న చర్యలు ఇలా ఉన్నాయి :**

నూతన టెక్స్‌టైల్స్ పాలసీ : రూ. 10 వేల కోట్ల పెట్టుబడితో ఈ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన ప్రభుత్వం, 1.51 లక్షల మందికి ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఎంఎస్ఎంఈ పార్కుల్లో నేతన్నలకు ప్రత్యేక యూనిట్లు : చేనేత ఉత్పత్తుల ఆధునీకరణకు ఇది తోడ్పాటునిచ్చే విధంగా ఉంటుందని పేర్కొన్నారు. హ్యాండ్లూమ్ మ్యూజియం : రాజధాని అమరావతిలో చేనేత వారసత్వాన్ని ప్రదర్శించేందుకు మ్యూజియం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయి. ముఖ్యంగా ఉచిత విద్యుత్ పథకం : చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలులోకి తీసుకువచ్చారు. ఇందుకోసం కూటమి ప్రభుత్వం ఏడాదికి రూ. 190 కోట్లు ఖర్చు చేయనుంది. జీఎస్టీ మినహాయింపు : చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ. 15 కోట్లు చెల్లించనుంది. త్రిఫ్ట్ నిధుల పునరుద్ధరణ : గత ప్రభుత్వం నిలిపివేసిన త్రిఫ్ట్ నిధులను మళ్లీ అమలులోకి తీసుకొచ్చిన కూటమి ప్రభుత్వం, 5,386 నేతన్నలకు రూ. 5 కోట్లను విడుదల చేసింది. అంతేకాదు, చేనేత కుటుంబాలకు ఆరోగ్య బీమా పథకాన్ని వర్తింపజేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. దీంతో పాటు నేతన్నలకు ఏడాదికి రూ. 25000 చేనేత సహకార సంఘాల ఎన్నికలు త్వరలో నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ప్రతి ఇంట్లో ఒక వ్యాపారవేత్త అనే లక్ష్యాన్ని సాధించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు గారు నేతన్నలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ చర్యలన్నీ చేనేత రంగాన్ని స్థిరంగా నిలబెట్టడమే కాకుండా, ఆదాయ వనరులను పెంచి, గౌరవప్రదమైన జీవనోపాధిని కల్పించనున్నాయి. చేనేత రంగాన్ని పునరుజ్జీవింపజేస్తూ, నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపే దిశగా కూటమి ప్రభుత్వం అంకితభావంతో ముందుకు సాగుతోంది. ఇది మాత్రమే కాకుండా చేనేతలకు 50 ఏళ్లకే ఎన్టీఆర్ పింఛన్ భరోసా కింద నెలనెల రూ. 4000 అందజేస్తున్నారు" అని తెలిపారు.

# శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో వైభవంగా శ్రావణ లక్ష్మి వ్రత పూజలు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్ :**

దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయము నందు శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా వైభవంగా శ్రావణ లక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నందు గత నెల 25 నుంచి శ్రావణమాస ఉత్సవం లు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మూడవ శుక్రవారం రోజున అమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో సామూహిక శ్రావణ లక్ష్మి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు. గ్రామం నుండే కాకుండా పరిసరాల ప్రాంతాల నుంచి భక్తులు ,మహిళలు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అర్చకులు సుబ్రమణ్య శర్మ ,మణిశర్మ , తారకనాథ్ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణ అధికారి కె. సునీల్ కుమార్ ,ఆలయ ట్రస్ట్ దేవ భక్తుని రంగ ప్రసాద్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు . అదేవిధంగా వచ్చిన మహిళలకు ,భక్తులకు, పసుపు, కుంకుమ, పుష్పాలు పండ్లను పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు ,సిబ్బంది పాల్గొనగా భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దుగ్గిరాల ఎస్సై ఎస్. వెంకట రవి ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.



# ఆగస్టు 8 నుంచి 11 వరకు గుంటూరు మలబార్ గోల్డ్ & డైమండ్స్ షోరూమ్ లో ఆర్టిస్ట్రీ షో

**గుంటూరు, రూరల్ మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరం లక్ష్మీపురం లోని మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ లో "ఆర్ట్ ఇన్ ఎవ్రీ జ్యువెల్" అనే థీమ్ తో "ఆర్టిస్ట్రీ షో" విశిష్ట ఆభరణాల ఎగ్జిబిషన్ ను ప్రారంభించారు. ఈ ఆర్టిస్ట్రీ షోకు ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి ,ప్రముఖ అంకాలజిస్ట్ డాక్టర్ టి. మహతి, పెద్ది రమణారావు తదితరులు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి మాట్లాడుతూ అత్యుత్తమ బంగారు వజ్రభరణాల వ్యాపార సంస్థలలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ జ్యువెలరీ విశిష్ట ఆభరణాలతో, అత్యధిక డిజైన్లతో ప్రారంభించిన "ఆర్టిస్ట్రీ షో" ఎంతో ఆకర్షణీయంగా ఉందని అభినందించారు. వ్యాపార రంగంలోనే కాక సేవారంగంలో సైతం మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తున్న సేవలు అభినందనీయమని వారు వెల్లడించారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ జ్యువెలరీ అందిస్తున్న ఆఫర్లను గుంటూరు నగర మరియు పరిసర ప్రాంత వాసులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ గుంటూరు షోరూంలో ఆర్టిస్ట్రీ షో బ్రాండెడ్ జువెలరీ విశిష్ట ఆభరణాల ప్రదర్శన, ఈ ప్రదర్శనలో బంగారం వజ్రాభరణాలు మరియు జాతీయ రత్న ఆభరణాలు ప్రదర్శించారు. ఈ ఆభరణాలు అద్వితీయమైన కళా నైపుణ్యతతో అంతులేని హుందాతనంతో కూడినవి నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారు చేసిన వారి అనుభవం కళాత్మకతకి నిదర్శనం గా నిలుస్తూ ఈ షో యొక్క ఆర్ట్ ఇన్ ఎవెర్ జోయల్ ని బలపరుస్తుంది. ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆభరణాలుగా మలబార్ గోల్డెన్ డైమండ్స్ వారి బ్రాండ్ ల సమాహారం 'మైన్' ధ్రువీకరించిన వజ్రాభరణాలు వివాహం మరియు పార్టీ సంబరాల కోసం 'ఏరా' అన్ కట్ వజ్రాలతో పొదిగిన విశిష్ట శ్రేణి 'ప్రేస్య ' జాతి రత్నాల సముదాయం 'యత్నిక్స్' హస్తకళ నైపుణ్యతతో తయారుచేసిన ఆభరణాలు 'జోలో అదనాతన డిజైన్లతో తేలికపాటి ఆభరణాలను ఇష్టపడే మగువల మనసులు దోసుకుంటాయి... డివైన్ భారతీయ ప్రాచీన సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు ఇంకా చిన్నారుల కోసం స్టార్ లెట్ పిల్లల ఆభరణాలు ఈ ప్రదర్శనలో అందుబాటులో ఉంచారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్, షోరూం సిబ్బంది మరియు పలువురు కస్టమర్లు పాల్గొన్నారు.



# అమూల్యమైన సేవలకు ఆపన్నహస్తం

## – పల్నాడు జిల్లా అదనపు ఎస్పి సంతోష్



**పల్నాడు జిల్లా క్రైమ్ న్యూస్ :** తోటి సహోద్యోగుల కుటుంబాలకు సహాయం చేయడానికి మరణించిన హెూంగార్డుకి ఒక్కరోజు వేతనం అందించిన పల్నాడు జిల్లా హెూంగార్డులను అభినందించిన అడ్మిన్ ఎస్పీ సంతోష్ నకరికల్లు పీఎస్ నందు విధులు నిర్వర్తిస్తూ ది. 28.03.2025 వ తేదీన హ్ జి 913 మొహమ్మద్ షరీఫ్ హార్ట్ ఎటాక్ వలన మరణించడం జరిగింది అందుకు గాను ఎస్ కె మొహమ్మద్ షరీఫ్ కుటుంబానికి హెూంగార్డు లు అందరూ వారి ఒక రోజు వేతనం మొత్తం రూ. 5,00,000/- సాయం చేసారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ. 5,00,000/- చెక్కును జిల్లా అదనపు ఎస్.పి సంతోష్ చేతుల మీదుగా షరీఫ్ భార్య అయిన నూర్జహాన్ బేగంకి అందచేశారు సాటి హెూంగార్డ్ లకు సాయం చేసేందుకు స్వచ్ఛందంగా ముందుకు వచ్చిన పల్నాడు జిల్లా హెూమ్ గార్డులను అదనపు ఎస్పి అభినందించారు ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జే వి సంతోష్‌తో పాటు హెూంగార్డు ఆర్. ఐ ఎస్ కృష్ణ పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్ చొరవతో స్వగ్రామానికి చందు

**– కాంబోడియా నుంచి క్షేమంగా ఇంటికి చేరిక**
**– మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు**

**మంగళగిరి, మేజర్ న్యూస్ :**
ఉద్యోగం కోసం కాంబోడియా వెళ్లి కష్టాల్లో చిక్కుకున్న మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక గ్రామానికి చెందిన వేమవరపు చందు... రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ చొరవతో విముక్తి లభించింది. గుంటూరు జిల్లా మంగళగిరి –తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధి పెనుమాక కు చెందిన వేమవరపు చందు ఇంటర్ వరకూ చదివి కుటుంబ ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో విజయవాడలో క్యాటరింగ్ నిర్వహించుకుంటూ కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గత కొన్ని నెలల క్రితం వింజనంపాడులో జరిగిన తన సోదరి వివాహ కార్యక్రమంలో పర్చూరుకు చెందిన మోజెస్ అనే వ్యక్తి పరిచయమయ్యాడు. అతని మాటలు నమ్మిన చందు ఈ ఏడాది జూన్ 24వ తేదీన ఉద్యోగం కోసం కాంబోడియా వెళ్లాడు. అక్కడికి వెళ్లిన తరువాత అసలు విషయం తెలిసి అవాక్కయ్యాడు. చందును సైబర్ క్రైమ్స్ చేయాలంటూ మోజెస్, అతని ముఠా సభ్యులు వేధింపులు చేయడం ప్రారంభించారు. దీనికి చందు అంగీకరించకపోవడంతో చీకటి గదిలో బంధించి తిండి



కూడా సరిగా పెట్టకుండా చిత్రహింసలకు గురి చేశారు. దీనికి తోడు అక్కడి వాతావరణ పరిస్థితులకు యువకుడు చందుకు గొంతు నుంచి గుండె వరకూ ఇన్ఫెక్షన్ అయింది. ఎలాగైనా సైబర్ ముఠా చెర నుంచి బయటపడాలనే ఆలోచనలో ఉన్న చందు హలో డాట్ నారా లోకేష్ కు ఈమెయిల్ ద్వారా సమాచారం అందించాడు. స్పందించిన మంత్రి లోకేష్ యువకుడు చందును క్షేమంగా స్వస్థలానికి చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి లోకేష్ ఆదేశాలతో కాంబోడియా ఎంబసీ అధికారులతో మాట్లాడిన వారు యువకుడు చందును ఈనెల ఒకటవ తేదీన క్షేమంగా స్వస్థలానికి చేరేలా చర్యలు తీసుకున్నారు. కాగా తనను సైబర్ నేరగాళ్ల చెర నుంచి ప్రాణాలతో కాపాడిన మంత్రి నారా లోకేష్ కు యువకుడు చందు,కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**– నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగరపాలక సంస్థ, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో జరిగే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడంతోపాటు నిర్దేశిత గడువు మేరకు పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అ–రండల్ పేట, వసంతరాయపురం, మల్లికార్జున పేట, శ్రీనగర్, అమరావతి రోడ్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను, డ్రైన్ ఆక్రమణలను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించేలా ఇంజినీరింగ్ అధికారులు సమర్ధవంతంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. అలాగే ప్రతి పని నిర్దేశిత గడువు మేరకు పూర్తి అయ్యేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని, జాప్యం జరిగితే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. ఏఈల వారీగా రోడ్లపై ప్యాచ్ వర్కలను చేపట్టాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా జరిగే సమయంలో ఎమినిటి కార్యదర్శులు తప్పనిసరిగా శ్యాం పిల్స్ తీసి ప్రత్యేకంగా రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. అనంతరం అమరావతి రోడ్ లో, రోడ్ ఆక్రమణలను గమనించి, శంకర్ విలాస్ వంతెన పనులతో ట్రాఫిక్ సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నందున రోడ్లు, డ్రైన్లపై ఆక్రమణల తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. ఆక్రమణల వలన ట్రాఫిక్ సమస్యతో పాటు డ్రైన్లలో మురుగుపారుదలకు అడ్డుగా ఉంటుందన్నారు. ఆక్రమణలను ఎట్టి పరిస్తితుల్లో ఉపేక్షించ వద్దని, నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని పట్టణ ప్రణాళిక అధికారులకు స్పష్టం చేశారు. పర్యటనలో పట్టణ ప్రణాళిక,



ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఒకే నియోజకవర్గంలో
# లక్ష దొంగ ఓట్లు - ఐదు నెలల కాలంలో కోటి ఓట్ల నమోదు

**– మీడియా సమావేశంలో రాహుల్ పవర్‌పాయింట్ ప్రజెంటేషన్**
**– బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైందని విమర్శ**
**– న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి**

**గుంటూరు, మేజర్ న్యూస్ :**
తమపై చేస్తున్న ఆరోపణలకు ఆధారాలు చూపాలని ఎన్నికల కమిషన్ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ నేత, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ పలు కీలక అంశాలను వెల్లడించారు. ఢిల్లీ ఎఐసిసి ప్రధాన కార్యాలయం (ఇందిరా భవన్)లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో చోటుచేసుకున్న అవకతవకలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. ఎన్నికల కమిషన్ డాటాను చూపిస్తూ, ఆ డాటా ఆధారంగా తాము చేసిన విశ్లేషణను ఆయన వివరించారు. 'కర్ణాటకలోని ఒకే నియోజకవర్గంలో లక్ష దొంగ ఓట్లు ఉన్నాయి. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకంగా చేసిన నేరం. ఎన్నికల సంఘంతో కలిసి బిజెపి భారీ నేరపూరిత మోసం చేసింది. బిజెపితో ఎన్నికల కమిషన్ కుమ్మక్కైంది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాస్వామ్యం ఉనికిలో లేకుండా పోతుంది. అందుకే, న్యాయవ్యవస్థ తక్షణం ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలి.' అని ఆయన అన్నారు. ఒక్క కర్ణాటకలోనే కాదని, దేశ వ్యాప్తంగా ఇటువంటి పరిస్థితే ఉందని చెప్పారు. 'మహారాష్ట్రలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల మధ్య కోటి మంది కొత్త ఓటర్లు నమోదు అయ్యారు. ఓటర్ల జాబితాను మాకు ఇచ్చేందుకు ఇసి నిరాకరించింది. అది దేశ సంపద. దానిని ఎందుకు ఇవ్వడం లేదు?' అని ఆయన ప్రశ్నించారు. ఈ ఆధారాలను నాశనం చేయడంలో ఎన్నికల సంఘం బిజీగా ఉందని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల్లో అవకతవకలు జరిగాయన్న తమ అనుమానం మహారాష్ట్ర ఫలితాలతో నిజమైందన్నారు. మెషిన్ రీడ్ చేయగల ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ఇవ్వకపోవడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందని పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ మోసాలను అనుమతిస్తోందని వందశాతం రుజువులున్నాయని చెప్పారు.

మహదేవపురలో లక్ష దొంగ ఓట్లు

కర్ణాటకలోని మహదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 6.5 లక్షల ఓట్లకు గాను లక్ష ఓట్లు నకిలీవి, తప్పుడు చిరునామావేనని రాహుల్‌గాంధీ చెప్పారు. తమ పరిశోధనలో ఆ విషయం స్పష్టంగా తేలిందన్నారు. పరిశోధనలో వెలుగులోకి వచ్చిన వివరాలను ఓటర్ పేరు, నెంబర్, పోలింగ్‌బూత్ వివరాలతో సహా పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ఆయన చూపించారు. మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గంలో 11,965 డూప్లికేట్ ఓటర్లు, 40,009 నకిలీ, తప్పుడు చిరునామా, 10,452 బల్క్‌లేదా సింగిల్ అడ్రస్ ఓటర్లు, 4,132 తప్పుడు ఫోటోలు ఉన్న ఓటర్లు, మరో 33,692 ఓటర్లు ఫారం–6 దుర్వినియోగం చేసినవి ఉన్నాయని ఆయన వివరించారు. మొత్తంమీద లక్షా 250 దొంగ ఓట్లు ఉన్నట్లు తేలిందని చెప్పారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ, మహాదేవపుర అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్ల జాబితాలను విశ్లేషించామని తెలిపారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని ఆరు అసెంబ్లీ స్థానాల్లో గెలిచినా, 32,707 ఓట్ల తేడాతో ఎంపి స్థానంలో బిజెపి చేతిలో కాంగ్రెస్ ఓడిపోయిందని తెలిపారు.



మహారాష్ట్రలో ఐదు నెలల్లో కోటి కొత్త ఓట్లు

మహారాష్ట్రలో 2024 లోక్‌సభ, 2024 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల మధ్య (ఐదు నెలల కాలంలో) సమయంలో కోటి మంది ఓటర్లు కొత్తగా నమోదయ్యారని చెప్పారు. 'ఆ రాష్ట్రంలో ఐదు సంవత్సరాల కాలంలో నమోదైన ఓటర్ల కంటే ఐదు నెలల కాలంలో నమోదైన ఓటర్లే ఎక్కువ' అని ఆయన అన్నారు. హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్రల్లో వచ్చిన ఫలితాలు తమ అనుమానాలకు బలం చేకూర్చాయని అన్నారు. అధికారంలో కొనసాగడానికి 25 సీట్లు మోడీకి అవసరమయ్యాయని, 33 వేల కంటే తక్కువ ఓట్ల తేడాతో ఆ స్థానాల్లో బిజెపి గెలిచిందని చెప్పారు. ప్రజాస్వామ్య ప్రక్రియను అనుసరించకుండా ఓట్లను దొంగిలిస్తున్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ విశ్వసనీయత సందేహాస్పదంగా ఉందని రాహుల్‌గాంధీ విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సేకరించిన ఆధారాలను ప్రస్తావిస్తూ పోలింగ్ రోజున సాయంత్రం 5 గంటల తరువాత ఓటర్ల సంఖ్య పెరగడం కూడా ఆశ్చర్యకరమైన విషయమని తెలిపారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి సాక్ష్యాలను సేకరించేందుకు ఆరు నెలలు పట్టిందన్నారు. సాయంత్రం 5 గంటల తరువాత ఓటింగ్ ఎందుకు పెరిగింది? ఎన్నికల కమిషన్ దీనికి సమాధానం చెప్పాలని అన్నారు. ఓట్ల దొంగతనానికి సంబంధించి ఎన్నికల కమిషన్‌ను కాంగ్రెస్ పార్టీ పలు ప్రశ్నలు అడిగిందని, ఇప్పటి వరకు ఒక్క సమాధానం కూడా ఇవ్వలేదని తెలిపారు. 2024 నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను గురించి రాహుల్ మాట్లాడుతూ ఈ ఎన్నికల ఫలితాలు ప్రకటించిన తర్వాత, అసెంబ్లీ ఎన్నికలు 'రిగ్గింగ్' అయ్యాయనే తమ అనుమానాలు నిజమయ్యాయన్నారు.

సాక్ష్యాధారాలు సమర్పించండి : ఇసి

వివిధ రాష్ట్రాల్లో ఓటర్ల జాబితాలో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని రాహుల్ గాంధీ తాజా విలేకరుల సమావేశం తరువాత వాటికి సంబంధించిన సాక్ష్యాధారాలన్నింటినీ సమర్పించాల్సిందిగా భారత ఎన్నికల కమిషన్ ఆయనను కోరింది. పత్రికా సమావేశంలో చూపించిన సాక్ష్యాధారాలను 8వతేదీ కల్లా చూపించాల్సిందిగా కర్ణాటక చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కోరారు. ఈ మేరకు ఆయన రాహుల్‌కు ఒక లేఖ రాశారు.

# అజ్మీర్ బిర్యానీ హెూటల్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే




**నరసరావుపేట మేజర్ న్యూస్ :** నరసరావుపేటలోని బస్టాండ్ రోడ్డు డి మార్ట్ సమీపంలో అజ్మీర్ బిర్యానీ హెూటల్ నూతనంగా ప్రారంభించబడింది. శుక్రవారం జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని హెూటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, వ్యాపారవేత్తలు పాల్గొన్నారు. అజ్మీర్ బిర్యానీ నాణ్యమైన ఆహార పదార్థాలతో పాటు వినియోగదారులకు రుచికరమైన బిర్యానీని అందించనుంది.

# వ్యాసనాల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకోకండి




**గుంటూరు ఈస్ట్, మేజర్ న్యూస్ :**
వ్యాసనాల బారినపడి జీవితాన్ని పాడు చేసుకోవద్దని కొత్తపేట పోలీసులు శుక్రవారం స్థానిక బస్టాండ్ సమీపంలో ఉన్న ఆటో స్టాండ్ వద్ద డ్రైవర్లకు, పరిసర ప్రాంత ప్రజలకు ఏర్పాటు చేసిన matthu పదార్దాల నివారణపై జరిగిన అవగాహన సదస్సులో మత్తు పదార్థాలు సేవించడం వల్ల జరిగే అనార్ధాలను వివరించారు. మత్తుకు బానిసలైన వ్యక్తుల జీవితాలు, వారి కుటుంబాలు ఎంతో దుర్భర జీవితాలను అనుభవిస్తున్నాయని వారు స్పష్టం చేశారు. మత్తు పదార్థాల వ్యాసనాన్ని వీడి సంతోషకరమైన జీవితాన్ని గడపాలని పోలీసులు ఆకాక్షించారు. సదస్సులో ఆటో డ్రైవర్లతో పాటు కొత్తపేట ఎస్ ఐ సుబ్బారావు, ఏ ఎస్ ఐ కరుణాకర్, సిబ్బంది srini - vasarao తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు న్యాయ తీర్పులపై వ్యాఖ్యానించవచ్చు

**గుంటూరు జిల్లా మేజర్ న్యూస్ :**
భారతదేశం వంటి ప్రజాస్వామ్య సమాజంలో, వాక్ మరియు వ్యక్తీకరణ స్వేచ్ఛ అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఎ) ప్రకారం ప్రాథమిక హక్కు. ఇది పౌరులు, న్యాయ నిపుణులు, విద్యావేత్తలు మరియు మీడియా కోర్టు తీర్పులను విశ్లేషించడానికి, చర్చించడానికి మరియు విమర్శించడానికి అనుమతిస్తుంది. జవాబుదారీతనం, పారదర్శకత మరియు చట్టపరమైన అవగాహనను ప్రోత్సాహిస్తున్నందున శక్తివంతమైన ప్రజాస్వామ్యంలో నిర్మాణాత్మక విమర్శలు ముఖ్యమైనవి.అయితే, ఈ హక్కు సంపూర్ణమైనది కాదు. కోర్టుల ధిక్కార చట్టం, 1971 ప్రకారం వ్యాఖ్యలు గౌరవప్రదంగా ఉంటే అది కోర్టు ధిక్కారం కాదు. ఒక వ్యాఖ్య కోర్టును కించపరిస్తే, దాని అధికారాన్ని తగ్గిస్తే, లేదా అనుచిత జోక్యం చేసుకుంటే, అది ధిక్కారం క్రిందకు వస్తుంది. అరుంధతి రాయ్ కేసు (2002)లో... సుప్రీంకోర్టు తీర్పులపై న్యాయమైన విమర్శలు అనుమతించబడతాయని, అయితే ఈ రేఖను దాటితే దుర్భాషలాడటమని నొక్కి చెప్పింది.అలాగే, ఈ ప్రయత్నంలో పబ్లిక్ గా చేసే వ్యాఖ్యానం ఆ తీర్పు ఫలితాన్ని ప్రభావితం చేయకుండా ఉండాలి. దీనిని సబ్ జ్యుడిస్ అంటారు. న్యాయమూర్తులపై నిర్లక్ష్యంగా లేదా పరువు నష్టం కలిగించే వ్యాఖ్యలు లేదా తీర్పులను తప్పుగా వాఖ్యానించడం లేదా సమీక్షించడం న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసానికి హాని కలిగిస్తుంది.

చివరగా, ప్రజలు కోర్టు తీర్పులపై వ్యాఖ్యానించవచ్చు. ఇటువంటి వ్యాఖ్యలు న్యాయమైనవి, గౌరవప్రదమైనవి మరియు చట్టపరమైన పరిమితుల్లో ఉంటాయి. బాధ్యతా రహితమైన విమర్శలు చట్టపరమైన పరిణామాలను తప్పకుండా ఆహ్వానించగలవు మరియు జస్టిస్ డెలివరీ వ్యవస్థకు తీవ్ర హాని కలిగిస్తాయి. విమర్శలు స్వేచ్ఛకు లోబడి ఉంటేనే ప్రజాస్వామ్యాన్ని బలపరచగలవుబీ లేదంటే అవి ధిక్కార చర్యలకు దారితీస్తాయి మరియు న్యాయవ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీయగలవు.



## కడపలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై దాడికి నిరసనగా ప్రత్తిపాడు వైఎస్ఆర్సిపి నాయకుల కొవ్వొత్తుల ర్యాలీ




**ప్రత్తిపాడు, మేజర్ న్యూస్:** పులివెందులలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పై తెలుగుదేశం పార్టీ గుండాల దాడిని ఖండిస్తూ, వై యస్ ఆర్ విగ్రహం వద్ద నుండి రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు శాంతియుతంగా కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు వైసీపీ శ్రేణులు. శుక్రవారం రాత్రి నిర్వహించిన ర్యాలీ అనంతరం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ, దాడులకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి, రమేష్ యాదవ్ కి సంఘీభావం తెలియచేసిన, నియోజకవర్గ బి.సి సెల్ అధ్యక్షులు దారం అశోక్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మండల పార్టీ అధ్యక్షులు చల్లా హనుమంత్ యాదవ్ మరియు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం

**– ఔట్ ఫ్లో 98,676 క్యూసెక్కులు**



**గుంటూరు, మేజర్ న్యూస్ :** శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం క్రమంగా పెరుగుతోంది. జూరాల, సుంకేశుల ప్రాజెక్టు నుంచి శ్రీశైలంలో 83,242 క్యూసెక్కుల వరద నీరు చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 98,676 క్యూసెక్కులుగా ఉంది. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటరీ నుంచి 35,000 క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 28,361 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుతం 878.90గా అడుగులుగా ఉంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 182.21 టీఎంసీలుగా ఉంది.

## మళ్లీ తెదేపా రాజకీయాల్లోకి గల్లా జయదేవ్..!

**– దేవుడు కరుణిస్తే మళ్లీ తెదేపాలోకి**
**– రాజ్యసభకు వెళ్లాలనే ఆలోచన**
**– తెదేపా అధిష్టానంతో చర్చలు**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** తెదేపా సీనియర్ నేత, ప్రముఖ పారిశ్రామికవేత్త గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ మళ్లీ రాజకీయాల్లోకి అడుగు పెట్టేందుకు ఆ రంగం సిద్ధం చేసుకుంటున్నారు. తెదేప నుంచి ఈసారి రాజ్యసభలో అడుగు పెట్టాలని ఆయన భావిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో ఆయన సంప్రదింపులు జరిపినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆయన పదవిలో లేకపోయినా అంతర్గతంగా పార్టీకి సేవలు అందిస్తున్నట్లు చెబుతున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ఆయనను తీవ్ర ఇబ్బందులకు గురి చేయడంతో గుంటూరులో భారీ సభ ఏర్పాటు చేసి పార్టీ నేతలకు, మిత్రులకు విందులు ఇచ్చి తాను రాజకీయాల నుంచి తప్పుకుంటున్నానని, అయితే తప్పకుండా మళ్లీ తెదేపా పార్టీలోకి వచ్చి రాజకీయాలు మొదలు పెడతానని అప్పట్లో చెప్పటం విశేషం. ఇటీవల చిత్తూరు జిల్లా కాణిపాకం వరసిద్ధి వినాయకుడిని దర్శించుకున్న గల్లా జయదేవ్ దేవుడు దయ ఉంటే తిరిగి మళ్లీ రాజకీయాల్లోకి వస్తానని చేసిన వ్యాఖ్య ఇప్పుడు గుంటూరు జిల్లాలో చర్చనీయాంశంగా మారింది. గల్లా తిరిగి రాజకీయాల్లోకి వస్తాడని ఆయన అనుచరులు ఇప్పటికే ప్రచారం చేస్తున్నారు. ఇక తిరిగి రాజకీయాల్లోకి ఎప్పుడు వస్తారో వేచి చూద్దాం.

# కెఎల్ యూలో సివిల్స్ పై అవగాహనా సదస్సు





**మంగళగిరి, మేజర్ న్యూస్ :** దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగమైన ఐ.ఏ.ఎస్, ఐ.పి.ఎస్ వంటి సర్వీసులను సాధించాలంటే పట్టుదల, అంకితభావం అనే రెండు ప్రధాన లక్షణాలను విద్యార్థినీ, విద్యార్థులు ముందుగా అలవర్చుకోవాలని రాష్ట్ర ఇన్‌కం టాక్స్ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయ్ బాబు అన్నారు. వడ్డేశ్వరం కె.ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, బి.ఏ.(ఐ.ఏ.ఎస్) ఆధ్వర్యంలో సివిల్స్ సులభంగా సాధించడం ఎలా అన్న అంశంపై శుక్రవారం జరిగిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతిరోజు ఆంగ్ల దినపత్రిక పోటీ పరీక్షల మేగజైన్స్ చదవడం ఒక ఎత్తైతే చదివిన దాంట్లో ప్రధాన విషయాన్ని క్లుప్తంగా రాసుకోవడం అత్యంత ప్రధానమన్నారు. ఆశతో అనేక పుస్తకాలను చదవాలనే ఉత్సాహం తగ్గించుకుని, ఆయా అంశాలలో కొన్ని ప్రామాణిక గ్రంథాలను ఎన్నుకుని వాటిని అనేకసార్లు అంకితభావంతో అధ్యయనం చేయడం ద్వారా లక్ష్యాన్ని సాధించవచ్చన్నారు. కె.ఎల్.యూనివర్సిటీ బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగ అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ సివిల్స్ బోధనను అనుభవం కలిగిన ప్రొఫెసర్లు, సివిల్ సర్వీసెస్ ట్రైనర్లతో ఒక క్రమబద్ధమైన ప్రణాళికతో కోర్సును రూపొందించామన్నారు. బి.ఏ.(ఐ.ఏ.ఏస్) కోర్సు ప్రత్యేకతలను ఆయన వివరిస్తూ మొదటి సంవత్సరం నుండి ఎన్సిఇఆర్ టి – 6 నుండి ప్లస్ 2 తరగతుల వరకు గల అన్ని సబ్జెక్టులు క్షుణ్ణంగా బోధించడం జరుగుతుందని, ప్రతి వారం మాక్ టెస్టులు నిర్వహించి, అందులో విద్యార్థులు సాధించిన ప్రగతిని నిరంతరం మదింపు చేసి వ్యక్తిగత శ్రద్ధతో విద్యార్థులలో ఉత్సాహాన్ని, ఆసక్తిని కలుగజేయడం జరుగుతుందన్నారు. ఇంటర్మీడియేట్ లో ప్రతిభ కనబరిచిన వారికి బి.ఏ.(ఐ.ఏ.ఎస్) అడ్మిషన్ లో మెరిట్ స్కాలర్షిప్ అందజేడం జరుగుతుందని, పోటీ పరీక్షలకు ఉపయోగపడే వేల గ్రంథాలతో ఉన్న యూనివర్సిటీ గ్రంథాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. విద్యార్థుల మనోవికాసానికి క్రీడలు,యోగా,జిమ్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, వంటివాటిలో ప్రవేశం కలుగజేస్తూ విద్యార్ధికి భౌతిక,మానసిక ఎదుగదలకు బి.ఏ.(ఐ.ఏ.ఎస్) విభాగం మార్గనిర్దేశం చేస్తుందన్నారు. వివిధ విభాగాలలో పనిచేసే అనేక మంది సివిల్ సర్వెంట్స్ ను తరచుగా ఇక్కడకు ఆహ్వానించి విద్యార్థులకు మోటివేషన్ లెక్చర్స్ ఏర్పాటుజేయడం జరుగుతుందని, అన్ని సౌకర్యాలతో ఆహ్లాదకర వాతావరణంలో ప్రశాంతంగా సాగే బి.ఏ.(ఐ.ఏ.ఎస్.)కోర్సులో చేరి విద్యార్థులు తమ కలలను నిజం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి.ఏ. విభాగ ఉప అధిపతి డాక్టర్ అనిల్ కుమార్, సహాయాచార్యులు డాక్టర్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా సంస్థల అధిపతి గల్లా జయదేవ్ యూటర్న్ తీసుకున్నారు



గుంటూరు మాజీ ఎంపీ, అమరరాజా సంస్థల అధిపతి గల్లా జయదేవ్ యూటర్న్ తీసుకున్నారు. తన పరిశ్రమ అభివృద్ధి కోసం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ఏడాదిన్నర క్రితం జయదేవ్ ప్రకటించిన విషయం తెలిసిందే. అప్పట్లో గుంటూరులో భారీ బహిరంగ సభ నిర్వహించిన జయదేవ్ స్నేహితులు అందరినీ పిలిచి విందు ఇచ్చి రాజకీయాల నుంచి వీడ్కోలు తీసుకున్నారు. అయితే ఆ సమయంలోనే భవిష్యత్తులో మళ్లీ అవసరం అనుకుంటే తిరిగి యాక్టివ్ పాలిటిక్స్ కు వస్తానని వెల్లడించారు. కానీ, ఇంత తక్కువ సమయంలో కేవలం ఏడాదిన్నర వ్యవధిలోనే ఆయన మనసు మార్చుకోవడం చర్చనీయాంశం అవుతోంది. తాజాగా కాణిపాకంలో వినాయకుడిని దర్శించుకున్న జయదేవ్ గల్లా.. దేవుడు కరుణిస్తే మళ్లీ టీడీపీలో జాయిన్ అవుతానని ప్రకటించారు. నలుగురికి గాయాలు.. వీడియో వైరల్! తాను తిరిగి టీడీపీలో జాయిన్ అయ్యేందుకు పార్టీ అధిష్టానంతో చర్చిస్తున్నట్లు గుంటూరు మాజీ ఎంపీ గల్లా జయదేవ్ ప్రకటించారు. 2014లో తొలిసారి ఎంపీగా గెలిచిన జయదేవ్.. 2019లో రాష్ట్రవ్యాప్తంగా వైసీపీ హవా సాగినా, గుంటూరులో మాత్రం తిరుగులేని ఆధిక్యంతో గెలిచారు. అయితే ఏడాదిన్నర క్రితం రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించిన జయదేవ్.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నుంచి మళ్లీ యాక్టివ్ అయ్యారు. అయితే ప్రత్యక్షంగా ఎలాంటి రాజకీయ కార్యకలాపాల్లో ఆయన పాల్గొనకపోయినా, టీడీపీ హైకమాండుకు అందుబాటులో ఉంటూ అన్నిరకాలుగా సేవ చేస్తున్నారని అంటున్నారు. దీంతో ఆయన రాజకీయ పునరాగమనం పై చాలా రోజుల నుంచి చర్చ జరుగుతోంది. ఇంతలో ఆయనే స్వయంగా తన రీ ఎంట్రీపై ప్రకటన చేయడం ఆసక్తికరంగా మారింది. రెండు సార్లు ఎంపీగా పనిచేసిన జయదేవ్.. ఈ సారి రాజ్యసభకు వెళ్లాలని అనుకుంటున్నట్లు మీడియాకు వెల్లడించారు. 'దేవుడు కరుణిస్తే మళ్లీ రాజకీయాలకు వస్తా.. రాజ్యసభకు వెళతా' అంటూ ఆయన కాణిపాకంలో ప్రకటించారు. తన రీ ఎంట్రీపై టీడీపీ అధిష్టానంతో సంప్రదింపులు చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా, జయదేవ్ తిరిగి టీడీపీలో యాక్టివ్ అవ్వడంపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం కాదని అంటున్నారు. ఆయన ఖాళీ చేసిన స్థానంలో ప్రస్తుతం గుంటూరు ఎంపీగా కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే జయదేవ్ కు మళ్లీ పార్లమెంటుకు పోటీచేసే ఆలోచన లేదని, అందుకే రాజ్యసభ సభ్యత్వాన్ని ఆశిస్తున్నారని అంటున్నారు.

## కారంపూడి లో ప్రభుత్వ వెహికల్ తో కొంతమంది వ్యక్తులు హల్ చల్



**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్ :** కారంపూడి పట్టణంలో గత నాలుగు రోజుల నుండి గవర్నమెంట్ ఎంప్లాయ్ అంటూ వెహికల్ లో ఆరుగురిని ఎక్కించుకొని హల్చల్ చేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు శుక్రవారంఅదుపులోకి తీసుకున్నారు. కారంపూడి ఎస్సై వాసు అతని వివరాలను కోరగా.. ఎలాంటి ఆధారాలు లేకపోవడంతో. సదరు వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు ఆ వ్యక్తి పేరు రమేష్ రాజా గరికపాటి అనే వ్యక్తి నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిలర్ గా ఉన్నారని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ వ్యక్తికి ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం లేదు. కానీ ఓ వెహికల్ కు ప్రభుత్వ ఎంప్లాయ్ అంటూ స్టిక్కర్ వేసుకొని కారంపూడి పట్టణ శివారులో ఓ స్థలం పంచాయతీలో కొంతమంది వ్యక్తులను బెదిరిసస్తూన్నారు. ఎవరైనా తెలియని వ్యక్తులు వచ్చి బెదిరింపులకు పాల్పడితే .. కారంపూడి పోలీసులకు సమాచారం అందించాలని కారంపూడి ఎస్సై వాసు అన్నారు.

## ఆగస్టు 15 నుంచి ఆన్ లైన్లో 700 ప్రభుత్వ సేవలు

**– రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై ప్రణాళికా శాఖ నిర్ణయం**

**గుంటూరు, మేజర్ న్యూస్:** విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయి. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు ఇప్పటికీ అధికారులకు సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి ఇటీవల సమీక్ష కూడా నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని ఆ దిశగా అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి." అని సీఎం సూచించారు.

## పి4 లో భాగస్వామ్యల కండి: గోనుగుంట్ల

**పల్నాడు జిల్లా మేజర్ న్యూస్:** ప్రవాసాంధ్రులు జన్మభూమిని మర్చిపోకుండా పేదల కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపిచ్చిన పి4 కార్యక్రమం లో భాగస్వాములు అవ్వాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు కోరారు. వేలకిలోమీటర్ల దూరంలో ఉంటూ,స్వదేశాన్ని, స్వరాష్ట్రాన్ని మర్చిపోకుండా మీరు చూపిస్తున్న అభిమానం,ఆప్యాయత మరువలేనిది. సంపాదించిన దానిలో కొంత పేదల కోసం ఖర్చు చేసి బంగారు కుటుంబాలను తయారు చేయాలని గోనుగుంట్ల కోటేశ్వరరావు కోరారు.

మానవ నాగరికతా వికాసంలో. పుస్తక పఠనం అత్యంత ప్రధానమైనది. అమెరికా రాజధాని మెట్రో ప్రాంతంలో, భాను మాగులూరి ఆధ్వర్యంలో.. రాష్ట్ర గ్రంధాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావును ప్రవాసాంధ్రుల తల్లిదండ్రులు సత్కరించారు.. ఈ సందర్భంగా గోనుగుంట్ల కోటేశ్వరరావు, మన్నవ సుబ్బారావు, చల్లా జక్కిరెడ్డి, భాను మాగులూరి మాట్లాడుతూ.. మానవత్వంతో తెలుగుదేశం ప్రభుత్వం దివ్యాంగులకు, వృద్ధులకు, వితంతువులకు దేశంలో ఎక్కడ లేని విధంగా, పెన్షన్ లు పంపిణి చేస్తున్నది. సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సమన్వయము చేసుకుంటూ, రాష్ట్రం ప్రగతి పథంలో పయనిస్తుంది. దివ్యాంగులకు పార్టీలో ప్రాధాన్యత నిచ్చారు. వికలాంగులకు పెన్షన్ ఆరు వేలు, పది వేలు, పదిహేను వేలు చొప్పున ఇచ్చి ఆదుకుంటున్నారు. భగవంతుడు మనకిచ్చిన శక్తిని, యుక్తిని, సంపదనూ, అధికారాన్ని సమాజ హితానికి ఖర్చుపెట్టాలి. మంచిపుస్తకం మంచి నేస్తంతో సమానం.. అన్ని రకాల ఆధునిక ప్రసార మాధ్యమాల కన్నా పుస్తకం గొప్పదనేది అందరం గ్రహించాలన్నారు. కార్యక్రమంలో చామర్తి శ్రావ్య, బోనాల రామకృష్ణ, దొప్పలపూడి అరుణ్ కుమార్, పునుగువారి నాగిరెడ్డి, బండి సత్తిబాబు, నంబూరి చంద్రనాథ్, చల్లా సుబ్బారావు, వనమా లక్షినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాబోయ్ బియ్యం కొనలేం..!

- అన్ని రకాలు కిలో రూ. 50 పైనే
- మార్కెట్లో బియ్యం కొరతను సృష్టిస్తున్న వ్యాపారం
- పాత బియ్యం పేరుతో మోసం
- రకరకాల బ్రాండ్ల పేరుతో విక్రయం
- పాలిష్ చేసిన చౌక బియ్యం బీపీటీల్లో కలిపి విక్రయం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో సామాన్య ప్రజలు బియ్యం కొనుగోలు చేయాలంటే కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బహిరంగ మార్కెట్లో బియ్యం ధర విపరీతంగా పెరుగుతోంది. ప్రస్తుతం రైతుల దగ్గర ధాన్యం లేదు. గతంలో ధాన్యం కొనుగోలు చేసిన వ్యాపారులు వాటిని నిల్వ చేసి మార్కెట్లో మాంద్యం సృష్టించడంతో బియ్యం రేటు పెరుగుతోందని చెబుతున్నారు. పెరుగుతున్న బియ్యం రెండు కంట్రోల్ చేయడంలో అధికారులు పూర్తిగా విఫలమవుతున్నారు. దీనికి తోడు మార్కెట్లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయనే వాదన కూడా ఉంది.

బియ్యం ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. కొంతమంది బియ్యం వ్యాపారులు మార్కెట్లో కొరత సృష్టించి ధరలు అనూహ్యంగా పెంచుతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. ఏడాది మన జిల్లాలో పండిన వరి ధాన్యం పెద్ద ఎత్తున పోరుగు రాష్ట్రాలకు తరలిపోయినట్లు దీనివల్ల మార్కెట్లో ధాన్యం కొరత ఏర్పడటం, నిల్వలు తరిగిపోతుండటంతో ధరలు అంతకంతకూ పెరుగుతున్నాయి. సన్నరకాలు కిలో బియ్యం ధర టోకు మార్కెట్లో కిలో రూ. 54 నుంచి రూ. 58 వరకు విక్రయిస్తున్నారు. టోకు మార్కెట్లో బీపీటీ పాత బియ్యం కిలో రూ. 55, కొత్తవి రూ. 52, హెచ్ఎంటీ రకం కిలో రూ. 56, జేజీఎల్ కిలో రూ. 57 వంతున అమ్ముతున్నారు. టోకు వ్యాపారుల నుంచి రిటైల్ వ్యాపారులు వినియోగదారులకు అమ్మేసరికి కిలోకు రూ. 2 నుంచి రూ. 4 వరకు పెంచి విక్రయిస్తున్నారు. కొన్ని రకాలు వివిధ బ్రాండ్ల పేరుతో కిలో రూ. 61కు విక్రయిస్తున్నారు. సాధారణ రకాల బియ్యం కిలో రూ. 52 ధర పలుకుతుండటంతో సామాన్యులు కొనుగోలు చేయలేక అల్లాడిపోతున్నారు. మార్కెట్లో ధాన్యం నిల్వలు తరిగిపోవడం, సన్నరకాల బియ్యం కొరత ఉండటంతో ధరలు పెరుగుతున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. చేబ్రోలు ప్రాంతానికి చెందిన మిల్లు యజమాని ఒకరు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని ధరలు ఈసారి చూస్తున్నామన్నారు. అయినప్పటికీ నాణ్యమైన ధాన్యం నిల్వలు లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. గతేడాది నిల్వచేసిన వ్యాపారులకు పెద్దగా లబ్ధి చేకూరకపోవడంతో ఈసారి నిల్వలపై ఆసక్తి చూపలేదన్నారు. గ్రామాల్లోనూ రైతులు వద్ద నిల్వలు అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు.

మూడు నెలలుగా ఇదేవిధంగా ఉందని చెప్పారు ఉమ్మడి గుంటూరు జిల్లాలో గతేడాది ఖరీఫ్ సీజన్, రబీ సీజన్లో ధాన్యం ఎక్కువగా తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలకు తరలిపోయింది. అక్కడి వ్యాపారులు వచ్చి గుంటూరు జిల్లాలోని కృష్ణా డెల్టా ఆయకట్టు పరిధిలో విస్తారంగా పండిన సన్నరకాల ధాన్యం కొనుగోలు చేసి తీసుకెళ్లిపోయారు. ఇక్కడి మిల్లర్లు కూడా ఎక్కువగా నిల్వ చేయడానికి ఆసక్తి చూపలేదు. పల్నాడులో పెద్ద రైతులు ధాన్యాన్ని గోదాముల్లో, డెల్టాలో పురులలో నిల్వ చేసేవారు. ఈఏడాది నిల్వచేసిన రైతులు సంఖ్య బాగా తగ్గింది. దీనికితోడు ఖరీఫ్ సీజన్ పంట కోత సమయంలో వచ్చిన వర్షాల వల్ల ధాన్యం నాణ్యత దెబ్బతింది. దీంతో రైతులు అప్పట్లో అమ్ముకోవడానికే మొగ్గుచూపారు. రబీ సీజన్లో పల్నాడు జిల్లాలో పరిమితంగా వచ్చిన ధాన్యాన్ని తెలంగాణ వ్యాపారులు ఎక్కువగా కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో గత మూడు నెలలుగా ఇక్కడ ధరలు పెరుగుతున్నాయి. ప్రస్తుతం నెల్లూరు జిల్లాలో ఇప్పుడిప్పుడే కోతలు మొదలయ్యాయి. అక్కడి ధాన్యాన్ని తమిళనాడు, తెలంగాణ వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళ్లడానికి సిద్ధమయ్యారు. అక్టోబరు చివరి నాటికి తెలంగాణలో ధాన్యం మార్కెట్కు వచ్చే అవకాశం ఉంది. సాగర్ కాలువల కింద ఈసారి నీటి కొరతతో వరి సాగు బాగా తగ్గిపోయింది. గతంలో మాదిరి బోరుబావుల కింద మాత్రమే సాగులోకి వచ్చింది. డెల్టాలోనూ ఈసారి కొంత వరకు వరి సాగు విస్తీర్ణం తగ్గిందని వ్యవసాయ శాఖ అధికారుల లెక్కల బట్టి తెలుస్తుంది. వీటన్నింటిని దృష్టిలో ఉంచుకుని బియ్యం ధరలు మరింత పెరుగుతాయని వ్యాపారులు అంచనా వేస్తున్నారు.

**పాత బియ్యం పేరుతో మోసం :**

పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు కొనుగోలుదారులను మోసం చేస్తున్నారు. ప్రజలు ఎక్కువగా పాత బియ్యం తినడానికి ఇష్టపడటంతో కొత్త బియ్యంలో కొంత పాత బియ్యం కలిపి మొత్తం పాత బియ్యం బస్తాలు అని అమ్మేస్తున్నారు. పాత, కొత్త బియ్యానికి కిలోకు రూ. 5 వరకు తేడా ఉండటంతో కొందరు వ్యాపారులు సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్లో వివిధ బ్రాండ్ల పేరుతో విక్రయిస్తున్న బియ్యంలోనూ కల్తీలు జరుగుతున్నాయి. రేషన్ బియ్యం పాలిష్ చేసి కొన్ని సన్నరకాల బియ్యంలో కలిపి విక్రయిస్తున్నారు. మిల్లు నుంచి బియ్యం బస్తాలు కొనుగోలు చేసే వ్యాపారులు కొందరు తూకంలోనూ తేడా చేస్తున్నారు. మొత్తం మీద బియ్యం ధరలు పెరగడంతో మోసాలు సైతం పెరుగుతున్నందున కొనుగోలుదారులు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది

జనం కోసమే
నేటి దినపత్రిక సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత
శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని
ముఖులిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా
మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియజేయాలని
ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియజేస్తున్నాం..

టి.బాలు
బ్రాంచ్ మేనేజర్,
సెల్: 9440747307

ఎన్.లక్ష్మీనారాయణ
రీజనల్ మేనేజర్
సెల్: 6301107116

విలేఖరులు కావలెను..

వినుకొండ : శావల్యాపురం, నూజెండ్ల
నరసరావుపేట : రొంపిచర్ల, నరసరావుపేట రూరల్
పెదకూరపాడు : బెల్లంకొండ, క్రోసూరు, అచ్చంపేట, అమరావతి
సత్తెనపల్లి : నకరికల్లు
తెనాలి : తెనాలి రూరల్, కొల్లిపర
ప్రత్తిపాడు : పెదనందిపాడు, కాకుమాను, వట్టిచెరుకూరు
మంగళగిరి : తాడేపల్లి, మంగళగిరి

## ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడుతున్నారని మీకు తెలుసా

- "అమల్లో మిషన్ ఈ20"
- 1 లీటర్ పెట్రోల్ లో 20శాతం ఇథనాల్(ఈ20) ఉంది
- దీనివల్ల వాహనాల మైలేజీ తగ్గుతుందా..!
- వాహనాల మరమ్మత్తులు పెరిగాయా..!
- ఎన్నో అనుమానాలు..!
- అసలు ఇథనాల్ అంటే ఏమిటి
- పెట్రోల్ లో ఎందుకు కలపాల్సి వచ్చింది

**పల్నాడు జిల్లా, నేటి దినపత్రిక సూర్య :**

కేంద్ర ప్రభుత్వం 2025 మార్చి నాటికి పెట్రోల్లో 20 శాతం ఇథనాల్ కలపడం (ఈ20) లక్ష్యాన్ని సాధించినట్లు పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ ప్రకటించారు. 'మిషన్ ఈ20'గా పిలిచే ఈ కార్యక్రమాన్ని 2023లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం దేశ ఇంధన భద్రతను మెరుగుపరచడం, కాలుష్యాన్ని తగ్గించడం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ నిర్ణయం వాహన యజమానులలో ఆందోళనలను రేకెత్తించింది. ఈ 20 ఇంజిన్లను దెబ్బతీస్తుందని, మైలేజీ తగ్గిస్తుందని అనుమానాలు నెలకొని ఉన్నాయి.

**ఇథనాల్ అంటే ఏమిటి?**

ఇథనాల్ (C2H5OH) అనేది సేంద్రియ రసాయన సమ్మేళనం, దీనిని ఇథైల్ ఆల్కహాల్ అని కూడా పిలుస్తారు. ఇది చెరకు, మొక్కజొన్న, తీపి జొన్న వంటి వ్యవసాయ ఉత్పత్తుల నుంచి కిణ్వ ప్రక్రియ ద్వారా ఉత్పత్తి అవుతుంది. ఇథనాల్ పునరుత్పాదక ఇంధనం, పెట్రోల్ కంటే తక్కువ కాలుష్య కారకాలను విడుదల చేస్తుంది. ఇది ఇంధనంగా, రసాయన ద్రావణిగా, క్రిమినాశకంగా ఉపయోగపడుతుంది.

**పెట్రోల్లో 20శాతం ఇథనాల్ ఎందుకు కలపాలి?**

భారతదేశం తన ఇంధన అవసరాలలో 82.8శాతం దిగుమతులపై ఆధారపడుతోంది. దిగుమతి ఖర్చును తగ్గించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి ఇథనాల్ బ్లెండింగ్ కార్యక్రమం చేపట్టబడింది. ఈ20 వల్ల కార్బన్ మోనాక్సైడ్, హైడ్రోకార్బన్లు, పార్టిక్యులేట్ మ్యాటర్ ఉద్గారాలు 20 నుంచి 30శాతం తగ్గుతాయి. ఇథనాల్లో ఆక్సిజన్ కంటెంట్ అధికంగా ఉండటం వల్ల ఇంధనం పూర్తిగా కాలుతుంది, గ్రీన్హౌస్ వాయువులను నియంత్రిస్తుంది. ఇథనాల్ ఉత్పత్తి కోసం చెరకు, మొక్కజొన్న వంటి పంటల గిరాకీ పెరగడం రైతులకు ఆదాయాన్ని అందిస్తుంది. 2022-23లో భారతదేశం 4,800 కోట్ల లీటర్ల ఇథనాల్ను ఉత్పత్తి చేసింది, ఇందులో 60శాతం చెరకు నుంచి వచ్చింది. ఇథనాల్ డిమాండ్ 2025-26 నాటికి 10,160 కోట్ల లీటర్లకు పెరుగుతుందని అంచనా ఉంది. ఇది చెరకు రైతులకు రూ. 20,000 కోట్ల అదనపు ఆదాయాన్ని అందిస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది.

**మార్కెట్లోకి ఎప్పుడు ప్రవేశించింది?**

ఇథనాల్ బ్లెండెడ్ పెట్రోల్ కార్యక్రమం 2001లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభమై, 2022 జూన్ నాటికి ఈ10 లక్ష్యం సాధించబడింది. 2023 ఏప్రిల్ నుంచి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), హిందుస్థాన్ పెట్రోలియం ( హెచ్పిసిఎల్ ) ఈ20 ని అందుబాటులోకి తెచ్చాయి. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్లలో ఈ20 మొదట అమలై, 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ఈ20 సాధించబడింది.

**వాహనాల ఇంజిన్ దెబ్బతింటుందా?**

ఈ20 ఇంజిన్లను దెబ్బతీస్తుందని, మైలేజీ తగ్గిస్తుందని వాహన యజమానులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇథనాల్కు శక్తి సాంద్రత తక్కువ కావడంతో మైలేజీ 6 శాతం వరకు తగ్గవచ్చని నిపుణులు అంగీకరిస్తున్నారు. హీరో మోటార్స్, మారుతీ సుజుకీ ఈ20 వాహనాలలో స్వల్ప మైలేజీ తగ్గుదలను నివేదించాయి. అయితే ప్రభుత్వం, ఆటోమొబైల్ తయారీదారులు ఈ20 ఇంజిన్లకు హాని చేయదని అంటున్నారు. 2023 తర్వాత తయారైన వాహనాలు ఈ20కి అనుకూలంగా రూపొందించబడ్డాయని అంటున్నారు. పాత వాహనాలలో ఇథనాల్ హైగ్రోస్కోపిక్ స్వభావం వల్ల తుప్పు, రబ్బరు సీల్ క్షీణత సమస్యలు తలెత్తవచ్చు. దీనిని ఎదుర్కోవడానికి ఫ్లెక్స్-ఫ్యూయెల్ వాహనాలు అభివృద్ధి చేయబడుతున్నాయని తెలిపారు.

**పెట్రోల్ ధరలపై ప్రభావం**

ఇథనాల్ ఉత్పత్తి ఖర్చు పెట్రోల్ కంటే తక్కువ. 2025లో ఇథనాల్ లీటరు ధర రూ. 65 నుంచి 70 ఉండగా, పెట్రోల్ ధర రూ. 100నుంచి 105. ఈ20 కలపడం వల్ల పెట్రోల్ ధరలు లీటరుకు రూ. 2-3 తగ్గే అవకాశం ఉంది. అయితే, ఎక్సైజ్ డ్యూటీ, రాష్ట్ర పన్నుల వల్ల వినియోగదారుడు వద్ద ధరల్లో ఎటువంటి మార్పు జరగలేదు.

**చెరకు ఉత్పత్తిపై ప్రభావం**

ఇథనాల్ ఉత్పత్తి కోసం చెరకు డిమాండ్ పెరగడం వల్ల రైతులకు ఆదాయం పెరుగుతుంది. 2022-23లో భారతదేశం 32.6 కోట్ల టన్నుల చెరకు ఉత్పత్తి చేసింది, ఇందులో 10శాతం ఇథనాల్ ఉత్పత్తికి వినియోగించబడింది. ఈ20 పూర్తి అమలుతో చెరకు ఉత్పత్తి 15శాతం పెరిగి, 2026 నాటికి 37.5 కోట్ల టన్నులకు చేరవచ్చని అంచనా ఉంది. ఆంధ్రప్రదేశ్లోని రైతులకు ప్రయోజనం చేకూరుస్తుంది.

**పల్నాడు జిల్లాలో**

ఏపీ లో 2023 జూన్ నాటికి 4,200 రిటైల్ ఔట్లెట్స్ పెట్రోల్ బంకులు ఉన్నాయి. పల్నాడు జిల్లాలో సుమారు 70 పెట్రోల్ బంకులు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్లో రోజుకి 2021-22లో 30.85 మిలియన్ మెట్రిక్ టన్నుల పెట్రోల్ వినియోగం నమోదైంది. జిల్లాలో రోజువారి వినియోగం 1,00,000 లీటర్లు ఉంటుందని అంచనా ఉంది. రాష్టంలో 2020 నాటికి 1.4 కోట్ల వాహనాలు నమోదయ్యాయి. పల్నాడు జిల్లాలో సుమారు 3 లక్షల వాహనాలు (మోటాం సైకిళ్లు, కార్లు, ఆటోలు) ఉన్నాయని అంచనా ఉంది. ఈ 20 కార్యక్రమం భారతదేశ ఇంధన భద్రత, పర్యావరణ స్థిరత్వం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గణనీయ ప్రయోజనాలను అందిస్తుంది. అయితే పాత వాహనాలలో సాంకేతిక సమస్యలు, మైలేజీ తగ్గుదలపై ఆందోళనలు ఉన్నాయి. ప్రభుత్వం ఫ్లెక్స్-ఫ్యూయెల్ వాహనాలను ప్రోత్సహించడం, ఇథనాల్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.

